# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :110 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 01-07-2025 | పేజీలు:4 వెల: 2.00


## తెలంగాణకు వర్ష సూచన...

హైదరాబాద్,తెలంగాణ ప్రజల నిరీక్షణకు తెరపడింది.. ఎప్పటిలా కాకుండా, ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు రెండు వారాల ముందే పలకరించాయి, జూన్ చివరి వారంలోనే రాష్ట్రవ్యాప్తంగా తొలకరి జల్లులతో స్వాగతం పలికాయి.ఇది కేవలం వాతావరణ మార్పు కాదు, రైతన్నల ముఖాల్లో చిరునవ్వు, బీడు భూములకు జీవం, నగరవాసులకు ఉపశమనం..సాధారణంగా జూన్ రెండో వారంలో మొదలయ్యే రుతుపవనాలు, ఈసారి కాస్త తొందరగానే తెలంగాణ గడ్డను తాకాయి. దీనికి కారణం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం. దీని ప్రభావంతో, రాబోయే కొద్ది రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచన ఉంది.అంతేకాకుండా, ఈ వర్షాలతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## రేవంత్ పాలనా వైఫల్యంతో నిర్వీర్యమవుతున్న గురుకులాలు : హరీశ్ రావు



హైదరాబాద్,బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శమైన గురుకులాలు, రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆరోపించారు. రేవంత్ పాలనలో గురుకుల పాఠశాలలు, కళాశాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుండటం శోచనీయమని వెల్లడించారు. జనవరి నుంచి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో కోడిగుడ్లు, మాంసం, అరటి పండ్ల సరఫరా నిలిచిపోయాయని చెప్పారు. బకాయిలు చెల్లించకుంటే జులై 1 నుంచి అన్ని రకాల ఆహార పదార్థాలు, ఇతర సామాగ్రి సరఫరాను నిలిపేస్తామని హెచ్చరించే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.మరోవైపు 13 నెలలుగా రూ.450 కోట్లకుపైగా అద్దె బకాయిలు చెల్లించక భవనాల యజమానులు తాళాలు వేస్తున్న దుస్థితి నెలకొన్నదని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు అవుతున్నా ఇప్పటికీ యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు, స్కూల్ బ్యాగులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో యూనిఫామ్ ఇవ్వకపోవడంతో పిల్లలు పాత, చినిగిపోయిన దుస్తులు వేసుకుంటున్నారని తెలిపారు. పదేండ్లలో అద్భుతంగా నడిచిన గురుకులాల వ్యవస్థ, రేవంత్ పాలనలో కుదేలవుతుండటం దురదృష్టకరమన్నారు.దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలబెట్టాలని, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద పిల్లల భవిష్యత్తును కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు బకాయిలు వెంటనే చెల్లించాలని తెలిపారు. ఆహార పదార్థాలు, ఇతర సామగ్రి సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగులు.. తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## సీగాచీలో రియాక్టర్ బ్లాస్ట్ ... 10 మంది దుర్మరణం

పటాన్‌చెరు: సంగారెడ్డి జిల్లా పతాన్‌చెరు మండలంలోని పాశ మైలారం పారిశ్రామిక వాడలో భారీ పేలుడు సంభవించింది. ఇండస్ట్రియల్ పార్కులోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఒక్కసారిగా రియాక్టర్ పేలిపోయింది. దీంతో 10 మంది కార్మికులు మృతిచెందారు. ఘటనా స్థలంలో ఐదుగురు మరణించగా, దవాఖానలో మరో ముగ్గరురు చనిపోయారు. మరో 15 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.సోమవారం ఉదయం 6 గంటలకు రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు ధాటికి రియాక్టర్ వద్ద పనిచేస్తున్న కార్మికులు100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. ప్రొడక్షన్ విభాగం కుప్పకూలింది. మరో భవనానికి బీటలు వారింది. ఉదయం షిఫ్ట్‌కు వచ్చిన కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. పేలుడు శబ్దం వినిపించడంతో కార్మికులు బయటకు పరుగులుతీశారు. మంటల్లో చిక్కుకున్న 50 నుంచి 60 మంది కార్ముకులను బయటకు తీసుకువచ్చారు. తీవ్రంగా గాయపడిన కార్మికులను ప్రైవేటు దవాఖానకు తరలించారు. మిగితా కార్మికుల విషయం వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాద స్థలాన్ని సంగారెడ్డి కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పంకజ్ తదితరులు పరిశీలించారు. సహాయక చర్యల్లో ఫైర్, రెవన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.కాగా, ప్రమాదంతో రసాయన పరిశ్రమ పరిసరాలకు



ఘాటైన వాసనలు వ్యాపించాయి. దీంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంపెనీలో ఒడిశా, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన కార్మికులు పనిచేస్తున్నారు. విధులకు వెళ్లిన కార్మికులకు వారి కుటుంబ సభ్యులు ఫోన్లు చేస్తున్నారు. అయితే కొందరి ఫోన్లు పనిచేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాతీశారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

## జులై 8 నాటికి భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పంద ప్రకటన..!

న్యూఢిల్లీ,భారతదేశం-యుఎస్ ఎ ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్న భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని (భారతదేశం-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం) జులై 8 న ప్రకటించే అవకాశం చూపిస్తుంది. ఒప్పందానికి సంబంధించిన అన్ని నిబంధనలను ఇరుపక్షాలూ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాలపై అదనపు సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అదనపు సుంకాలకు గడువు జులై 8 వరకు నిర్ణయించారు. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు.దీనితో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, అదనపు సుంకాల నుంచి అందించబడే భారత్‌ని గత తాత్కాలికంగా అగ్రరాజ్యాన్ని కోరుతోంది. అదే సమయంలో కొన్నింటిపై సుంకాల భారాన్ని తగ్గించాలని అమెరికా కూడా భారత్‌కు విజ్ఞప్తి చేస్తోంది. ఈ ఇటీవలే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. రెండు దేశాలు పరస్పరం లాభదాయకమైన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిగాయి. ఈ చర్చలు తాజాగా కొలిక్కి వచ్చినట్లు తెలిసింది.ఇప్పటికే చైనాతో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవలే ప్రకటించారు. దీనిని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, తాను ఆమోదించవలసి ఉందని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో



తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు లండన్‌లో రెండు రోజులపాటు జరిపిన చర్చలు ముగిసిన అనంతరం ఆయన ఈ పోస్ట్ చేశారు. ఫుల్ మేగ్నెట్స్, అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్‌ను చైనా ఎగుమతి చేస్తుందని చెప్పారు. చైనా విద్యార్థులు అమెరికాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదువుకోవచ్చు, అది తనకు సంతోషకరమని చెప్పారు.కాగా, భారత్పై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యత తీసుకున్న తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ నిర్వహణ గతంలోనే ప్రకటించింది. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా నిషేధించబడింది భారత్ కోరుతోంది.

## అబద్ధాలు చెప్పడం బీజేపీ జాతీయ విధానం



ముంబై:మహారాష్ట్ర లో త్రిభాషా విధానం పై అధికార, ప్రతిపక్షాల మధ్య వివాదం కొనసాగుతోంది. పాఠశాలల్లో త్రిభాషా విధానాన్ని అమలు చేసేందుకు అధికారపక్షం ప్రయత్నాలు చేస్తుండగా.. తాము వ్యతిరేకమని ప్రతిపక్షాలు నిరసన ప్రదర్శనలకు దిగుతున్నాయి. ఈ క్రమంలో త్రిభాషా విధానంపై గతంలో మాషేల్కర్ కమిటీ ఇచ్చిన నివేదికకు యూబీటీ శివసేన పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే అంగీకారం తెలిపారని బీజేపీ ఆరోపించింది.అయితే బీజేపీ ఆరోపణలను యూబీటీ శివసేన ఎంపీ సంజయ్ రౌత్ తిప్పికొట్టారు. అబద్ధాలు మాట్లాడటం బీజేపీ జాతీయ విధానంగా మారిపోయిందని, మహారాష్ట్రలో వాళ్లు ఈ విధానంతోనే పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. మాషేల్కర్ కమిటీ నివేదికకు ఉద్ధవ్ థాకరే అంగీకారం తెలిపి ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలు బయటపెట్టవచ్చుగా అని మండిపడ్డారు.అసలు మాషేల్కర్ నివేదిక నాడు క్యాబినెట్ ముందుకు వచ్చిందా.. క్యాబినెట్‌లో దానిపై చర్చ జరిగిందా..? అని సంజయ్ రౌత్ ప్రశ్నించారు. ఏదైనా జాతీయ విధానం రాష్ట్రం ముందుకు వచ్చినప్పుడు దానిపై చర్చ జరగడం అనేది చాలా ముఖ్యమని, మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి అయిన దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఈ విషయం కూడా తెలియదా..? అని రౌత్ ప్రశ్నించారు.కాగా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహారాష్ట్రలోని ప్రాథమిక పాఠశాలల్లో కూడా హిందీని ఒక బోధనా భాషగా ప్రవేశపెట్టాలని ఫడ్నవీస్ సర్కారు ప్రయత్నిస్తోంది. అయితే ప్రాథమిక పాఠశాల స్థాయిలో హిందీని బలవంతంగా ఒక బోధనా భాషగా చేర్చడం కరెక్టు కాదని ప్రతిపక్ష శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నిరసనలకు దిగుతున్నాయి.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్ : బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమ వారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మవారి కల్యాణానికి లక్షలాది భక్తులకు రానున్నారని, ఉత్సవాల్లో కొత్త పద్ధతులకు తెరదీయొద్దన్నారు. ఎప్పుడూ అనుసరిస్తున్న విధానాలనే కొనసాగించాలని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా జరిగే పవిత్రకార్యం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు అమ్మవారి కల్యాణం వైభవంగా నిర్వ హించామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా, ఆటంకాలు కల్పించకుండా అందరి



భాగస్వామ్యంతో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

## సున్నం చెరువులో ఆక్రమణలను తొలగించిన హైడ్రా



హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి హైడ్రా (హైడ్రా) అధికారులు బుల్డోజర్లకు పనిచెప్పారు. మాదాపూర్‌లోని సున్నం చెరువులో (సున్నం చెరువు) ఆక్రమణలను తొలగించారు. 32 ఎకరాల విస్తీర్ణంలోని సున్నం చెరువులో భారీగా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు.. సోమవారం తెల్లజామునే బుల్డోజర్లు, జేసీబీలతో అక్కడికి చేరుకున్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన గుడిసెలను కూల్చివేశారు. అదేవిధంగా చెరువులను అక్రమంగా వేసిన బోరు మోటార్లను తొలగించారు. సున్నం చెరువు పరిధిలోని భూగర్భ జలాలను వినియోగించొద్దని ఇటీవల హైడ్రా సూచించిన విషయం. చెరువును పునరుద్ధరించే హైడ్రా ఇక్కడి భూగర్భ జలాలు ఎంతటి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయనే అంశంపై పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ద్వారా పరీక్షించబడింది. ఉత్పత్తిగా సరఫరా చేస్తున్న వాటర్‌ట్యాంకర్లలోని నీటి నమూనాలపై అధ్యయనం చేసింది సీసం, కాడ్మియం, నికెల్ వంటి లోహాల మోతాదు ఈ నీటిలో అధికంగా ఉంది, ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న పీసీబీ హెచ్చరించినట్లుగా హైడ్రా తన ప్రకటనలో కనిపించింది. ఈ నేపథ్యంలో అక్రమంగా నీటిని తరలిస్తున్న పలు వాటర్ ట్యాంకర్లను సీజ్ చేసింది.కాగా, సున్నం చెరువు పరిసర ప్రాంతాల నివాసముంటున్న ప్రజలు గత మంటళవారం హైడ్రాకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. తమ నివాసాలను ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇవ్వడంతోపాటు సర్వే చేపట్టడాన్ని వ్యతిరేకించారు. ఈ విధంగా తాజాగా హైడ్రా అధికారులు తమ గుడిసెలను తొలగించడంతో వారు నిరాశ్రయులు అయ్యారు. నిలువ నీడలేకుండా చేయడంతో తాము ఎక్కడికి వెళ్లాలంటూ రోధిస్తున్నారు. కాగా, రూ.10 కోట్ల వ్యయంతో సున్నం చెరువులో హైడ్రా అభివృద్ధి పనులు చేపట్టారు.

## అది పార్టీ హైకమాండ్ చేతిలో ఉంది..



బెంగళూర్ :కర్ణాటక లో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. కర్ణాటక రాజధాని బెంగళూరు లో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు.ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు.డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడం చర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు. డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.

### మా ప్రభుత్వం ఐదేళ్లు రాయిలా పటిష్టంగా ఉంటుంది

కర్ణాటక ప్రభుత్వం లో అధికార కేంద్రం మారబోతోం దని, సీఎం సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవిని వీడుతారని, ఆయన స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం కాబోతున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారానికి సిద్ధరామయ్య ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. తమ ప్రభుత్వం ఐదేళ్లు రాయిలా పటిష్టంగా ఉంటుందని ప్రకటించారు.తనకు, డీకే శివకుమార్‌కు మధ్య చీలికలు తెచ్చేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని, కానీ వారి ప్రయత్నాలు ఫలించే అవకాశం లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. సోమవారం మైసూరులో డీకే శివకుమార్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని నిరూపించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ చేయిచేయి కలిపి పైకి లేపి చూపించారు.కాగా, డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడం చర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తిన వరదలు..

ఉత్తరాఖండ్:దేశంలో పలు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో కురుస్తున్న కుండపోత వర్షాలతో అతలాకుతలం అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇక భారీ వర్షాలు కారణంగా ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు చనిపోయినట్లు తెలుస్తోంది.ఉత్తరాఖండ్‌లో నిర్మాణంలో ఉన్న ఒక హొటల్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందారు. ఏడుగురు ఆచూకీ గల్లంతైంది. ప్రమాద సమయంలో 29 మంది ఉండగా.. 20 మందిని అధికారులు రక్షించారు. ఇదిలా ఉంటే వరదలు కారణంగా చార్‌ధాయ్ యాత్రను 24 గంటల పాటు అధికారులు నిలిపివేశారు. రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, దేహ్రాదూన్, నైనీతాల్, తెహ్రీల్లో ఉన్న యాత్రికులను ముందుకు వెళ్లకుండా ఆపాలని స్థానిక యంత్రాంగానికి సమాచారమందించారు. సోమవారం వాతావరణ పరిస్థితులను సమీక్షించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.ఇక జార?ండ్‌లోని తూర్పు సింగ్భూమ్ జిల్లాలో భారీ వర్షం కారణంగా వరద నీటిలో మునిగిన ఓ ఆశ్రమ పాఠశాల చిక్కుకున్న 162 మంది విద్యార్థులను స్థానికుల సాయంతో అధికారులు రక్షించారు. ఇక పలుచోట్ల



కొండచరియలు విరిగిపడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాబోయే వారం రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో ఉత్తరాది రాష్ట్రాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

# తాటికాయ గ్రామంలో అమానవీయం

హనుమకొండ,జిల్లాలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను వివస్త్రను చేసి చిత్రవధ చేసిన ఘటన వెలుగు చూసింది. ధర్మసాగర్ మండలం తాటికాయలలో ఈ దారుణం జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని ఓ మహిళను ఇనుప గ్రిల్స్ కు కట్టి, వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి చిత్రవధకు గురి చేశారు. తప్పు చేశానని క్షమించాలని వేడుకున్నా కూడా వినకుండా దాడి చేశారు. ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.తాటికాయల గ్రామానికి చెందిన యువతితో మునుగు మండలం బోలోనుపల్లికి చెందిన రాజుకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. అయితే ఇటీవల కాలంలో రాజు.. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. పదిరోజుల క్రితం ఇద్దరు కలిసి గ్రామం నుంచి పారిపోయారు. వీరిద్దరి కోసం గాలించిన రాజు కుటుంబ సభ్యులు ఎట్టకేలకు వారిని వెతికి పట్టుకుని తాటికాయల గ్రామానికి తీసు కొచ్చారు.ఆ మహిళ పట్ల అత్యంత కిరాతకంగా వ్యవహరించారు. ఆమెను ఇనుప గ్రిల్స్ కు కట్టి వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి దారుణంగా చిత్రవధ చేశారు. తరువాత ఇద్దరికీ గుండు గీయించారు. ఐదు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన నేడు వెలుగులోకి వచ్చింది. ఈ దారుణ ఘటన అనంతరం రాజు, మహిళ కనిపించకుండా పోయారు. మహిళపై దాడి దృశ్యాలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. దీంతో ధర్మసాగర్ పోలీసులు తాటికాయల గ్రామానికి చేరుకుని దాడిలో పాల్గొన్న కుటుంబసభ్యుల వివరాలను సేకరించారు. మహిళను చిత్ర హింసలకు గురిచేసిన కుటుంబాన్ని అదుపులోకి తీసుకున్నారు. అలాగే కనిపించ కుండా పోయిన రాజు, మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# బీజేపీ నూతన అధ్యక్షుడు ఎవరు?

ఢిల్లీ:తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు నియామకానికి సమయం ఆసన్నమైంది. మరికొద్ది రోజుల్లో తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడు రాబోతున్నారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరో మూడు నెలల్లోపే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిపై అధిష్ఠానం తీవ్రంగా దృష్టి సారించింది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి స్థానంలో మరొకరి పగ్గాలు అప్పగించేందుకు ఇప్పటికే అధిష్ఠానం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి రేసులో ఈటల రాజేందర్‌తో పాటు ధర్మపురి అరవింద్‌లు ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. దీనిపై అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు, వచ్చే నెల ఒకటో తేదీనే ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిలో భాగంగా ఈనెల 30వ తేదీన నామినేషన్ల ప్రక్రియ జరుగనుంది. అదే సమయంలో ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడి నియామకం కూడా జరుగనుంది. ఈ రెండు నామినేషన్ల ప్రక్రియ ఈనెల చివరన నిర్వహించే జూలై 1వ తేదీన కొత్త అధ్యక్షుల్ని ప్రకటించే యోచనలో ఉన్నారు. తెలంగాణ బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శోభ కరంద్లాజెను నియమించగా, ఏపీ బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పీసీ మోహన్‌ను నియమించారు.జోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# కవిత ఎవరు?

హైదరాబాద్,బీసీలకు బ్రాండ్ అంబాసిడర్ గా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేస్తున్న విన్యాసాలు అందరికీ తెలిసినవే. బీఆర్ఎస్ 9 ఏళ్లు తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు జ్యోతిబా పూలే పేరు కూడా ఎత్తని కవిత, అధికారం పోగానే, అసెంబ్లీ ఆవరణలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలంటూ రాగం తీస్తున్నారు. బీసీ మంత్రం జపిస్తున్నారు. కవిత డబుల్ గేమ్ పై ఓ రేంజ్ లో ధ్వజమెత్తారు బీజేపీ నేత రఘునందన్ రావు. అసలు కవిత ఎవరు, బీసీనా అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు.కవిత ఎవరు ? ఆమె బీసీ సామాజిక వర్గానికి చెందిన లీడరా బీఆర్ఎస్ హయాంలో బీసీలకు కేసీఆర్ చేసిన ద్రోహానికి చింతిస్తూ కవిత లెంపలు వేసుకోవాలి. ఆమె బోధించడం కంటే ముందు ఆచరించడం నేర్చుకోవాలి

బీసీలకు ఏమిచ్చారు..?

బీసీలకు మద్దతుగా వస్తున్న కవిత కానీ, ఆమె పార్టీ కానీ అసలు బడుగు బలహీన వర్గాలకు ఏం చేసిందంటూ ప్రశ్నించారు రఘునందన్ రావు. బీఆర్ఎస్ లో ఎప్పుడూ బీసీలకు అన్యాయమే జరిగిందని విమర్శించారు. కవితకు బీసీలపై అంత ప్రేమ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు పదవులు ఎందుకివ్వలేదన్నారు. బీసీ మంత్రుల్ని సైతం అవమానించి పార్టీనుంచి బయటకు పంపేశారని చెప్పారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీలకిచ్చారా, కనీసం సీఎల్పీ నేత పదవి అయినా బీసీలకిచ్చారా అంటూ లాజిక్ తీశారు. బీఆర్ఎస్ హయాంలో బీసీలకు కేసీఆర్ చేసిన ద్రోహానికి చింతిస్తూ కవిత లెంపలు వేసుకోవాలన్నారు. గన్ పార్క్ నుంచి నడుచుకుంటూ వెళ్లి అమర వీరుల విగ్రహాల వద్ద నిలబడి క్షమాపణలు అడగాలన్నారు. పార్టీకి సంబంధించిన ఏ పదవి కూడా బీసీలకు ఇవ్వకుండా, వారిని ఎదగనీయకుండా చేశారని మండిపడ్డారు.

ఆచరించడం నేర్చుకో..

అంబేద్కర్ చెప్పినట్టు బోధించడం కంటే ముందు కవిత ఆచరించడం నేర్చుకోవాలన్నారు రఘునందన్ రావు. బీసీలకు అన్యాయం జరుగుతోందని మొసలి కన్నీరు కారుస్తున్న కవిత, అసలు బీఆర్ఎస్ తరపున బీసీలకోసం ఏం చేశారని నిలదీశారు. వాస్తవానికి బీసీలను అవమానించిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అధికారం పోగానే ఇప్పుడు కవితకు బీసీలు కావాల్సి వచ్చారని, ఇప్పుడు కూడా కేవలం రాజకీయాలకోసమే బీసీల పేరుని వాడుకోడానికి ఆమె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఏం న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకోసం వస్తున్న కవితను వారంతా నిలదీయాలన్నారు.

బిర్యానీపై విమర్శలు..

బీసీల తరపున మాట్లాడుతూ తన ద్వంద్వ వైఖరి బయటపెట్టుకుంటున్న కవిత, ఇటీవల ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆంధ్రోళ్ల బిర్యానీ అనే వ్యాఖ్యలు చేశారు. కవిత కామెంట్లపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ నడుస్తోంది. ఆమెకు ఆంధ్రోళ్ల బిర్యానీ ఏం నచ్చుతుందని, తీహార్ జైలులో చిప్పకూడు రుచిగా ఉంటుందని ట్రోల్ చేస్తున్నారు నెటిజన్లు. అటు తెలంగాణ వైపు నుంచి కూడా కవిత వ్యాఖ్యలపై ఎక్కడా స్పందన లేదు. అధికారం లేనప్పుడు ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడం బీఆర్ఎస్ నేతలకే చెల్లిందని అంటున్నాయి ప్రత్యర్థి పార్టీలు. కవితకు చిత్తశుద్ధి ఉంటే, ముందు పార్టీ ప్రెసిడెంట్ పదవి కానీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కానీ బీసీలకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. పార్టీలో లుకలుకలను కవర్ చేసేందుకు కవిత పదే పదే మీడియా ముందుకొస్తున్నారు. బీఆర్ఎస్ తరపున వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నా,

# పవర్ కోసం బిజెపి పవన మార్గం



అమరావతి,తమిళనాడు రాజకీయ రంగస్థలం నటులతో కిటకిటలాడుతున్నది. తెలుగు రాజకీయాల మీద సినీ నటుల ప్రభావమూ, పెత్తనమూ మొదలయింది 1982లో మహానటుడు ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టాకనే అయినా తమిళనాడులో మాత్రం రాజకీయాలను సినిమావాళ్ళు శాసించడం నేడు కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి అయిదవ ముఖ్యమంత్రిగా, తమిళనాడు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన తమిళుల ఆరాధ్య నాయకుడు అన్నాదురై మొదలుకొని నేడు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న డిఎంకె ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి వరకూ అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న సినిమావాళ్ళు ఎందరో. ఉదయనిధి స్టాలిన్ ఇప్పటివరకు అనేక సినిమాల్లో నటించి, నిర్మించారు. తమిళనాడు వెలుపల చాలామందికి తెలియకపోయినా, ఆయన తండ్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా యువకుడుగా ఉన్నప్పుడు కొన్ని సినిమాల్లో నటించారు.భారత సినీ పరిశ్రమలో అత్యుత్తమ నటుల్లో ఒకరిగా పేరుపొందిన కమల్ హాసన్ నటుడిగా కొనసాగుతూనే ఎం.ఎన్.ఎమ్ (మక్కల్ నీది మయ్యమ్) పేరిట పార్టీ పెట్టి, రాజకీయాల్లో తన ఉనికిని కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల రాజ్యసభకు నామినేట్ కూడా అయ్యారు. ప్రస్తుత తరం మాస్ హీరోల్లో ఒకరైన నటుడు విజయ్ జోసఫ్, ఇండస్ట్రీలో తనకు ముందున్నవారిని అనుసరిస్తూ తన రాజకీయ పార్టీ టివికె (తమిళగ వెట్రి కజగం)ని స్థాపించారు. వీరంతా వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ప్రారంభంలోనే చెప్పుకున్నట్టు తమిళ సినిమా, రాజకీయాలు విడదీయలేనివి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి తమిళనాడు ముఖ్యమంత్రుల్లో ఎక్కువమంది రాజకీయ నేపథ్యం కంటే సినిమారంగం నుండి వచ్చినవారే ఎక్కువ.ఇప్పుడు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక ప్రముఖ నటుడు ఈ జాబితాలో చేరారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, బిజెపి, దాని మిత్రపక్షాల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. సరదాగా చెప్పాలంటే, బిజెపికి ఇప్పుడు ఇతర పార్టీలలోని స్టార్‌లను ఎదుర్కొనే 'స్టార్' క్యాంపెయినర్ దొరికాడు.గత కొన్ని సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ హిందూత్వ భావజాలానికి ప్రతినిధిగా మారిపోయారు. ఆలయాల పరిపాలన, ధర్మాదాయ శాఖల విధానాల్లో మార్పుల కోసం కృషి చేస్తూ, హిందూ మతానికి సంబంధించిన అంశాలపై బలంగా అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇటీవలికాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కంటే తమిళనాడులోనే ఎక్కువ రాజకీయాలు చేస్తున్నట్టున్నారు. తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఆయన ఎప్పుడైనా మాట్లాడాల్సివస్తే మరో 20 సంవత్సరాలపాటు కూటమి అధికారంలో ఉంటుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటారని, అందుకు ఆయనే సమర్థుడని ప్రకటిస్తుంటారు.తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడంకోసం ఆయన పడుతున్న తపన అందరూ చూస్తున్నారు. నాలుగు రోజులనాడు ఆయన 'మురుగ భక్తర్గళ్ మానాడు' అనే ఒక ఆధ్యాత్మిక సమ్మేళనానికి అతిథిగా హాజరయ్యారు. సభకు హిందూ ధార్మిక గురువులు, భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు జనం కూడా పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు.భగత్ సింగ్ భక్తుడిగా, చేగువేరా శిష్యుడిగా మొదలయిన పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఎన్నికల్లో కమ్యూనిస్టులతో చెట్టపట్టాలు వేసుకొని తిరిగిన తరువాత హఠాత్తుగా సనాతన హిందూమార్గం పట్టింది. భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా పనిచేసే ఒక మత సంస్థ ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పవన్ కళ్యాణ్ ప్రసంగం అంతా ఒక నికార్సైన సనాతన హిందూవాదిగానే సాగింది.తమిళనాడులో 2026 ఏప్రిల్ లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి వచ్చినవి ప్రధానపక్షాలైన డిఎంకె లేదా ఎఐఎడిఎంకె మాత్రమే. అయితే ఒక విశేషం ఏమిటంటే ఈ రెండు పార్టీలుప్రతిసారి అక్కడ అధికారంలోకి వచ్చింది ఇతర పార్టీలతో కలిసి కూటమిగానే. ఒంటరిగా ఎప్పుడూ పోటీ చేసి గెలిచింది లేదు. ఎఐఎడిఎంకె మాత్రం ఒక్కసారి ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చినట్టుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ లేదా భారతీయ జనతా పార్టీ.. ఈ రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు ఏదో ఒక పార్టీతో కలిసి కూటమిలో కొనసాగుతూ ఉంటాయి. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె ఇండియా కూటమిలో భాగస్వామి. బిజెపికి బద్ధ వ్యతిరేకి. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం చేస్తున్న పలు నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఉన్నది కూడా. అందువల్ల ఇప్పుడు భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో బలోపేతం కావడంకోసం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా నటుడు కూడా అయిన పవన్ కళ్యాణ్‌ను తమిళనాడుకు తరచూ పంపుతున్నది. ఆయన తమిళనాడు పర్యటనల్లో జాతీయ విద్యావిధానం విషయంలో అధికారపక్షం డిఎంకె తీసుకున్న వైఖరిని వ్యతిరేకించడం, 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' అన్న బిజెపి విధానాన్ని బలంగా ప్రచారంలో పెట్టడం, సనాతనధర్మ ప్రచారాన్ని ముందుకు తీసుకుపోవడం ద్వారా బిజెపిని ఆ రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ నాయకుల కంటే ఎక్కువ శ్రమ పడుతున్నట్టున్నాడు.భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో కర్ణాటక తప్ప ఇటీవలి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో గానీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చింది లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో 2014లో ఒకసారి, మళ్లీ ఇప్పుడు కూటమిలో భాగంగా అధికారంలో ఉన్నా ప్రధాన భాగస్వామి తెలుగుదేశం పార్టీయే. ఇక వామపక్షాలు బలంగా ఉన్న కేరళ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రయత్నాలు పెద్దగా సఫలం కావడం లేదు. అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో అత్యంత వివాదాస్పదుడైన పార్లమెంట్ సభ్యుడు శశిథరూర్‌ను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు అర్థం అవుతున్నది. ఇటీవల పహల్గాం ఘటన అనంతరం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన పరిణామాలను వివరించి మద్దతు కూడగట్టేందుకు ఇతర దేశాలకు పంపిన ప్రతినిధి బృందాల్లో శశిథరూర్‌ను చేర్చడం, ఆ పర్యటననుంచి వచ్చాక ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడం సందేహాలకు తావిస్తున్నది.ఇక మళ్ళీ పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే, ఆయన కాషాయ వస్త్రధారణలో కనిపించి, తన మతవిశ్వాసాలను బహిరంగంగా ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమిళనాడువంటి రాష్ట్రాల్లోకి ప్రవేశించేందుకు పవన్ కళ్యాణ్ దక్షిణ భారతంలో తమ ప్రతినిధి అవుతాడని బిజెపి ఆశలు పెట్టుకున్నట్టుగా కనిపిస్తున్నది. అంతేకాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దులను పంచుకుంటున్నాయి. స్వాతంత్ర్యానంతరం కొంతకాలం వరకు ఆంధ్రప్రదేశ్ మద్రాస్ ప్రెసిడెన్సీలో భాగంగా ఉండేది. దశాబ్దాలుగా తమిళనాడులో స్థిరపడిన తెలుగు జనాభాను పవన్ కళ్యాణ్ ఆకర్షించే అవకాశం ఉంది. పవన్ కళ్యాణ్ తన బాల్యాన్ని చెన్నైలో గడిపారు. ఎందుకంటే అప్పట్లో తెలుగు సినిమా ఇండస్ట్రీ అక్కడే ఉండేది. ఆయన అన్నయ్య చిరంజీవి కూడా అక్కడే నివాసం ఉండేవారు. అందువల్ల తమిళనాడులోని ఇతర రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్‌లతో పోల్చితే, పవన్ కళ్యాణ్‌కు తమిళ భాషతో పరిచయం ఉండటం అదనంగా కలిసొచ్చే అంశం.ఇటీవల పవన్ కళ్యాణ్ మధురైలో హాజరయిన మురుగ భక్తుల మహాసభ.. ఆయన తమిళనాడు పర్యటనలలో మొదటిదేమీ కాదు. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా పవన్ కళ్యాణ్ తిరుపతిలో సభ పెట్టి తీవ్రమైన విమర్శలు చేశారు. ఉదయనిధి పేరు ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినా సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు అని కౌంటర్ ఇచ్చారు.ఈ సంవత్సరం మొదట్లో పవన్ కళ్యాణ్ తమిళనాడు, కేరళలలో పలు ఆలయాలను సందర్శిస్తూ 'సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకబోర్డు కావాలి' అంటూ ప్రచారం చేశారు. ఈ పర్యటనకు 'సనాతన ధర్మ యాత్ర' అని పేరు కూడా పెట్టారు. ఆయన్ని కాషాయ వస్త్రధారణలో జనం ఈ రెండు రాష్ట్రాల్లో ప్రతి చోటా చూశారు. బిజెపి ప్రభావం తక్కువగా ఉన్న ఈ రాష్ట్రాల్లో అడుగు పెట్టేందుకు ఇది ఆయన చేసిన ప్రయత్నంగా భావించాలి . ప్రముఖ విశ్లేషకుడు, 'తుగ్లక్' తమిళ పత్రిక సంపాదకుడు ఎస్. గురుమూర్తి ఒక టివి ఇంటర్వ్యూలో చెప్పినట్టు పవన్ తమిళనాడులో అత్యధికంగా ఉన్న తెలుగు జనాభాను బిజెపి వైపు ఆకర్షించడానికి తన సందేశాన్ని బలంగా వినిపించగలడేమో చూడాలి.తాజాగా జరిగిన మధురై పర్యటనలో ఆయన తన మతపరమైన విశ్వాసాలపై, తమిళనాడుతో ఉన్న అనుబంధంపై ప్రసంగించారు. తన చిన్నతనంలో శబరిమల వెళ్లిన విషయాన్ని, నుదిటిపై విభూతి రాసుకుని స్కూలుకు వెళ్లిన విషయాలను చెప్పారు. తమిళనాడు సంస్కృతిపై తనకున్న గౌరవాన్ని వ్యక్తం చేశారు. మధురై ఆలయాన్ని 14వ శతాబ్దంలో మాలిక్ కఫూర్ ఎలా ధ్వంసం చేశారు.

# వాహ్.. వర్జీనియా! గోల్డెన్ లీఫ్ తో దళారులకే లాభాల పంట

జంగారెడ్డి గూడెం:ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాల్లో 720 లక్షల ఎకరాల్లో పొగాకు సాగు జరుగుతోంది. ఏటా 58లక్షల టన్నుల పొగాకు దిగుబడి కాగా.. ? 81,63,623 కోట్ల టర్నోవరుతో ఈ బిజినెస్ దూసుకుపోతోంది. ఇందులో భారతదేశం వాటా ?12,40,205 కోట్లుగా ఉంది. 4.7 కోట్ల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా పొగాకును ఆధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అంతేకాకుండా భారత ప్రభుత్వానికి 2023లో ఎక్సైజ్, జీఎస్టీ, ఇతర సెస్?లతో కలిపి ?72,788 కోట్ల ఆదాయం లభించింది. ఇందులో విదేశీ మారక ద్రవ్యం వాటా ?12,605 కోట్లు. ఇన్ని వేల కోట్ల సంపదను సృష్టిస్తోంది రైతన్నలే. ఇంతగా లాభాలు ఆర్జించి పెడుతున్న రైతన్నలకు వార్షిక ఆదాయం ఉపాధి హామీ కూలీ రోజువారీ వేతనం కంటే చాలా తక్కువ. ఇదీ గోల్డెన్ లీఫ్ రైతన్నల పొగసూరిన బతుకు.దేశవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో 870 మిలియన్ కిలోల పొగాకు దిగుబడి అవుతోంది. ప్రతి రైతుకు కేవలం సాగుకే ఎకరానికి ?లక్ష ఖర్చు కాగా.. సుమారు 7 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నట్టు అంచనాలున్నాయి. ప్రస్తుతం వచ్చే ఆదాయం ?1,82,000. అంటే కేవలం ?82,000 మిగులుతుంది. నెలకు ?6,800 ఇంటి ఖర్చులకే సరిపోతుంది. మరి ఇంట్లో పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలకు అప్పు చేయాల్సిందే. ఒకరకంగా పొగాకు రైతు బతుకు ఉపాధి కూలీ కంటే హీనంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఉపాధి కూలీకి రోజు వారీ వేతనం ?307. అంటే నెలవారీ లభించే వేతనం ?9,210. అంటే పొగాకు రైతుకు లభించే నెలవారీ ఆదాయం కంటే ఉపాధి కూలీ వేతనమే బెస్ట్. ఇక కౌలు రైతుల సంగతి పరిశీలిస్తే.. కనీసం కూలీనాలీ జనానికి పైసలు ఇవ్వలేని స్థితి. అందుకే, తమకు గిట్టుబాటు ధర కావాలని ఏపీ రైతులు ఆందోళనకు దిగుతున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పొగాకు రైతన్న అష్టకష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎందుకంటే, భారతదేశంలోని వాణిజ్య పంటల్లో పొగాకు ప్రముఖమైంది. ప్రత్యక్షంగా పరోక్షంగా 4.7 కోట్ల మందికి ఉపాధిని అందిస్తోంది. దేశంలోని వర్జీనియా పొగాకు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ , కర్నాటక 99 శాతం వాటా కలిగి ఉన్నాయి.

గోల్డెన్ లీఫ్ సాగు.. నిజంగా ఓ జూదం

ఏపీలో వర్జీనియా పొగాకు సాగు రైతుల పాలిట జూదమే. గుంటూరు, ప్రకాశం,



నెల్లూరు, ఉభయగోదావరి, పల్నాడు, కర్నూలు, కృష్ణా జిల్లాల్లో ఈ పంట సాగు చేస్తున్నారు. ఒక ఏడాది లాభాలు పండితే.. మరో ఏడాది నష్టాలు కుదేలు చేస్తాయి. లాభాల రైతుల కథలతో.. కౌలు రైతులు కూడా భారీ సంఖ్యలో బరిలోకి దిగుతారు. సిండికేటు వలలో చిక్కుకుని .. గిట్టుబాటు ధర ఏమో కానీ, కనీసం పెట్టుబడి కూడా దక్కని స్థితి నెలకొంటోంది. 2023-24లో అత్యధిక లాభాలు వస్తే.. 2024-25 లో కనీసం కూలీలకు డబ్బులివ్వలేని స్థితితో పొగాకు రైతులు బావురుమన్నారు. ఇక రాబోయే సీజన్‌లో అంటే 2025-26లో ఏకంగా సాగు విస్తీర్ణాన్ని పొగాకు బోర్డు కుదించేసింది.

దిగుబడి పెరిగినా లాభాల్లేవ్?..

దిగుబడి పెరగటంతో మార్కెట్టులో ధర లభించటం లేదనేది పొగాకు బోర్డు వివరణ. ఆంధ్రప్రదేశ్‌లో 2023-24 పంట కాలంలో 43,125 మంది రైతులు 97,127 హెక్టార్లలో 39,346 బ్యారన్లలో వర్జీనియా పొగాకును సాగు చేశారు. సాగు దిగుబడి లక్ష్యం 142 మిలియన్ కిలోలు కాగా.. ?6,313 కోట్లు విలువ చేసే 215.35 మిలియన్ కిలోల ఉత్పత్తి జరిగినట్టు పొగాకు బోర్డు సమాచారం. ఈ సీజన్‌లో రైతులకు సగటు కిలో వర్జీనియా పొగాకు ధర ?288.65 పలికింది. గత ఏడాది సగటు ధర కిలోకు ?225.73 నుంచి ?62.62 పెరిగింది. ఈ

# కాంగ్రెస్ పాలనతోనే దేశం సుభిక్షం

కాకినాడ,దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బీజేపీకి తొత్తులుగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ ఏనాడు బీజేపీకి అనువుగా వ్యవహరించలేదని జగన్ అలా వ్యవహరించి వైయస్ పరువు తీసారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లుగా హోదా ఇచ్చినట్టుగా, హామీలు అమలు చేసిననట్లుగా, పోలవరం ప్రాజెక్టు నిర్మించినట్లుగా, అమరావతి పూర్తి చేసినట్లుగా బాబు, పవన్ ఊహించుకుంటున్నారేమోనని ఎద్దేవా అన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేట్ పరం చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో 18వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఉచిత బస్సు హామీకి తక్కువ బ్జడెట్ అవుతుందని అయినా దాన్ని అమలు చేయలేదని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్టాల్లో్ర చాలా బాగా అమలవుతుందని షర్మిల చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కడితేనే అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని నిపుణులు చెబుతున్నా కేంద్ర మాత్రం 41 మీటర్లు కడితేనే నిధులు ఇస్తామని చెప్పిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై 32 వేల కోట్లు వేస్తే గడిచిన ఒక ఏడాదిలో కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయల భారాలను మోపిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇంతటి అన్యాయం చేస్తున్న పాలక కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ ఇంకా వారికి విధానాలకు మద్దతిచ్చి తొత్తులుగా వ్యవహరించడం తగదని షర్మిల ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తల సమస్యలు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి కవిజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్

విశాఖపట్టణం,అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ కిచెన్ ను విజ్ఞాన కేంద్రం చైర్మన్ సిహెచ్.నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ కిచెన్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే విద్యా, వైజ్ఞానిక, సామాజిక, సాంస్కృతిక, మేధో, పరిశోధనా కార్యక్రమాలకు ఎంతో తోడ్పాటు నిస్తుందని అన్నారు. అలాగే ఈ కేంద్రం నిరంతరం బాలోత్సవాలు, బాలల్లో శాస్త్రీయ దృక్పథం కలిగించే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్, టైలరింగ్ , ట్యూషన్ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణ, మెడికల్ క్యాంపులు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అనతి కాలంలోనే విశాఖ నగరంలో ఎంతో పేరు గడిచిందని కొనియాడారు. తాజాగా విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కిచెన్ కి కుక్కర్లు, వంట స్టవ్వులు, పాత్రలు ఇచ్చిన రామారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం సెక్రటరీ డా, బి గంగారావు, ట్రస్టీ ఎం జగ్గునాయుడు, ట్రస్ట్ నిర్వాకులు ఎం ఆర్ డి రాజు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వాహకులు జిఎస్ రాజేశ్వరరావు, దండు నాగేశ్వరావు, బుజ్జి, కామేశ్వరరావు, కొండప్ప తదితర లు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా సాగుతాయా?


హైదరాబాద్,తెలంగాణ రాజకీయాల్లో ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. ఓ వంక ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసు దుమారం రేపుతుంటే.. మరో వంక గత బీఆర్ఎస్ ప్రభుత్వ, 'ఘన' చరిత్రకు అద్దం పట్టే, ప్రతిష్టాత్మక' కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫార్ములా – ఈ కార్ రేస్ ఇతరత్రా అవినీతి కేసులు, రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. ఏ రోజుకు ఆరోజు కొత్త మలుపులు తీసుకుంటున్నాయి. అదొకటి అలా ఉంటే.. అన్ని పార్టీలకూ, మరీ ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీకి అగ్ని పరీక్ష కానున్న స్థానిక సంస్థల ఎన్నికలు తరుముకొస్తున్నాయి. 2019లో ఎన్నికల్లో కొలువు తీరిన స్థానిక సంస్థలు కాలం చేసి, సంవత్సరం పైగానే అయినది. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇదిగో అదిగో అంటూ.. స్థానిక ఎన్నికలను ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వచ్చింది. అయితే.. ఇక ఇప్పుడు తప్పించుకునే అవకాశం లేకుండా రాష్ట్ర హై కోర్టు ఎన్నికలను పదేపదే వాయిదా వేయడాన్ని తప్పుపడుతూ, సర్కార్ నెత్తిన అక్షితలు వేయడంతో పాటుగా , 90 రోజుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించి తీరాలని ప్రభుత్వానికి గడవు విధించిది. ఈ నేపధ్యంలో ఇప్పుడు ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించడం మినహా మరో మార్గం లేకుండా పోయింది. రాష్ట్ర హై కోర్టు విధించిన 90 రోజుల గడువు ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మరో వంక ఎటు తేలని బీసీ రిజర్వేషన్ వ్యవహారం, సర్కార్ కు తలనొప్పిగా మారింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు అన్నీ కలిపి 50 శాతం మించకూడదని సుప్రీం కోర్టు తీర్పు ఉన్నది. ఈ పీటముడిని విప్పితేగానీ ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగే పరిస్థితి లేదు. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మనసులో ఏముందో ఏమో కానీ.. ఈరోజుకు కూడా రిజర్వేషన్లపై ఎటూ తేల్చకుండా నాన్చివేత ధోరణి అవలబిస్తోంది. అదలా ఉంటే 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్ళాలని, లేదంటే.. అంటూ బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇలా ఎటు చూస్తే అటు పటు నిరాశ అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చిక్కుల్లో చిక్కుందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.అదొకటి అయితే.. ఏదో ఒకటి చేసి, కోర్టు ఆదేశాల ప్రకారం, 90 రోజుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించినా.. ఫలితాలు ఎలా ఉంటాయి.

# అరవిందమా? రాజేంద్రమా? బీజేపీ తెలంగాణ కొత్త చీఫ్ ఎవరు?



న్యూఢిల్లీ,బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రకారం తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక ముహూర్తం దగ్గరపడింది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కావడంతో పాటు వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో గెలిచే పార్టీగా చెప్పుకొంటున్న నేపథ్యంలో కొత్త చీఫ్ ఎవరనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. 2023 ఎన్నికలకు ముందు మూడేళ్లు తెలంగాణ బీజేపీ బాస్‌గా ఉన్న ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఓ ఊపుతెచ్చారు. కానీ, సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయనను తప్పించి.. సీనియర్ అయిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. అందుకుతగ్గట్లే బీజేపీకి తెలంగాణలో అసెంబ్లీకి సీట్లు తగ్గాయి. డబుల్ డిజిట్ సాధిస్తుందని అనుకున్న పార్టీ 8 సీట్లకు పరిమితం అయింది. అయితే, ఇది బలం పెరిగిన సంకేతమే కావడం గమనార్హం. ఇక లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా 8 స్థానాలను గెలుచుకుంది కాషాయ దళం.ఇక ఇప్పుడు పార్టీ కొత్త అధ్యక్ష ఎన్నిక చేపట్టాల్సిన సమయం వచ్చింది. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా బాధ్యతల్లో ఉన్నందున అధ్యక్షుడిగా తప్పుకోవాలి. కానీ, పార్టీలో వర్గ విభేదాల కారణంగా కొత్త చీఫ్ ఎన్నిక లేదా నియామకం సాధ్యం కాలేదు. గతేడాది కొత్త అధ్యక్షుడు వస్తారని భావించినా ముందుకు కదల్లేదు. ఇప్పుడు మాత్రం తెలంగాణతో పాటు ఏపీలోనూ కొత్త నాయకత్వంను ఎన్నుకోవాల్సిన పరిస్థితి. కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అయిన అమిత్ షా ఆదివారం హైదరాబాద్ వస్తున్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ప్రారంభించి బహిరంగసభలో పాల్గొంటారు. నిజామాబాద్ కంఠేశ్వర్ క్రాస్‌రోడ్డులో స్థానిక ఎంపీ ధర్మపురి అర్వింద్ తండ్రి, ఏపీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అయిన డీఎస్ విగ్రహావిష్కరణ చేయనున్నారు. మరోవైపు సోమవారం నుంచి తెలంగాణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ల స్వీకరణ జరగనుంది. దీంతో షా పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆయన కూడా పార్టీ నేతలతో సమావేశం అవుతారని.. అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఆశావహులు షాను కలిసే అవకాశం ఉందని సమాచారం.కాగా బీజేపీ అధ్యక్ష రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు నిజామాబాద్ ఎంపీ అర్వింద్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. గత ఏడాది దాదాపు ఈటల పేరు ఖాయం అని ఊహాగానాలు వచ్చాయి. కానీ, అది ఆగిపోయింది. ఓ దశలో బండి సంజయ్‌కు మళ్లీ పగ్గాలు అని భావించారు. అదీ సాధ్యం కాలేదు. ఇప్పుడు మాత్రం సంజయ్ స్థానంలో అర్వింద్ పేరు వినిపిస్తోంది. 47 ఏళ్ల యువకుడు, పార్టీకి నిబద్ధుడు, మోదీకి వీరాభిమాని అయిన అర్వింద్ రెండుసార్లు ఎంపీగా గెలిచారు. తండ్రిది కాంగ్రెస్ నేపథ్యం అయినా బీజేపీలో చేరి తన ప్రత్యేకత చాటుకున్నారు. ఇక ఈటల పీడీఎస్‌యూ నేపథ్యం నుంచి వచ్చారు. తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్‌ఎస్‌లో ప్రస్థానం ప్రారంభించారు. తెలంగాణలో దాదాపు ఏడేళ్లు మంత్రిగా పనిచేశారు. ఆ పార్టీ అధినాయకత్వంతో విభేదాలు రావడంతో బహిష్కరణకు గురయ్యారు. 2021 ఉప ఎ?న్నికలో హుజూరాబాద్ నుంచి గెలిచినా 2023లో ఓడిపోయారు. 2024లో ఎంపీగా నెగ్గారు. మరిప్పుడు వీరిద్దరిలో ఎవరిని తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి వరిస్తుందో? చూడాలి.

# సూపర్ సిక్స్ హామీల క్రెడిట్ పవన్ కి ఎంత ?



అమరావతి,ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచింది. కూటమికి పెద్దన్నగా ఉన్న తెలుగుదేశం తన హామీలను ఒక్కోటిగా నెరవేరుస్తోంది. నిజానికి చూస్తే కనుక ఎన్నికల మానిఫెస్టోని కూటమి విడుదల చేసింది. అందులో సూపర్ సిక్స్ హామీలు ఉన్నాయి. ఆ మేనిఫెస్టోని తీసుకోవడానికి కూడా ఆనాటి బీజేపీ నాయకులు పెద్దగా ఆసక్తిని చూపించలేదు. అంటే హామీలను నెరవేర్చడం మీ వంతు అన్నట్లుగానే వదిలేశారు అన్న మాట.సరే ఎవరేమనుకున్నా ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. హామీల విషయంలో టీడీపీనే మల్లగుల్లాలు పడుతోంది. ఇప్పటికే కొన్ని అమలు చేసింది. ఆ క్రెడిట్ ని తన ఖాతాలోనే వేసుకుంటోంది. ఇవన్నీ బాగానే ఉన్నాయి కానీ కూటమిలో మరో పెద్ద పార్టీగా జనసేన ఉంది. జనసేన సైతం ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీల మేనిఫెస్టోని పట్టుకుంది. జనాలకు దాని మీద ప్రచారం చేసింది.మరిప్పుడు సూపర్ సిక్స్ హామీలు అమలు అవుతూంటే వాటిని టీడీపీ మాత్రమే ప్రచారం చేసుకుంటోంది. రేపటి రోజున అంటే జూలై నెల మొదటి వారం నుంచి టీడీపీ క్యాడర్ ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేయబోతున్నారు. సూపర్ సిక్స్ హామీలు తాము ఇచ్చామని చెప్పబోతున్నారు. ఆ విధంగా ఆ క్రెడిట్ మొత్తం టీడీపీకి దక్కబోతోంది అని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే జనసేన కూడా తాను సొంతంగా కొన్ని హామీలు 2024 ఎన్నికల ముందు జనాలకు ఇచ్చింది. వారాహి రథం మీద పవన్ జిల్లాల టూర్లు వేస్తూ అనేక రకాలైన హామీలు ఇచ్చారు. అయితే అందులో మచ్చుకు కొన్ని కూడా అమలు కాదు కదా ఆ ప్రయత్నం ఏమైనా చేసారా అన్న చర్చ కూడా ఉంది.ఉదాహరణకు చూస్తే కనుక నిరుద్యోగ యువతకు పది లక్షల రూపాయలను పెట్టుబడి పెట్టేందుకు ఆర్ధిక సాయం చేస్తామని ఆ సొమ్ముతో వారు చిన్న తరహా పారిశ్రామిక పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చూస్తామని జనసేన పేర్కొంది. ఈ హామీ మీద అప్పట్లో బాగా చర్చ కూడా సాగింది. అయితే కూటమి ప్రభుత్వంలో ఈ హామీ విషయమే ఏమీ తెలియడం లేదు అని అంటున్నారు.అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటామని వారి డిమాండ్ అయిన సీపీఎస్ ని రద్దు చేస్తామని ఇప్పటం సభలో పవన్ చెప్పి ఉన్నారు. మరి దాని సంగతి ఏమిటి అన్న చర్చ కూడా సాగుతోంది. అలాగే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచుతామని కూడా చెబుతూ వచ్చింది. అయితే టీడీపీ సూపర్ సిక్స్ హామీల విషయంలోనే కూటమి ఇబ్బందులు పడుతోంది. దాంతో జనసేన వెనక్కి తగ్గిందా లేక కూటమి హామీలే తన హామీలుగా మార్చుకుందా అన్నది చర్చగా ఉంది.ఒకవేళ అదే జరిగితే సూపర్ సిక్స్ లో క్రెడిట్ జనసేనకు కూడా దక్కాలి కదా అన్న మాట వినిపిస్తోంది. అలా కాదూ కూడదు అంటే జనసేన తనదైన హామీలను అమలు చేయడం ద్వారానే జనంలో గుర్తింపు గౌరవం తెచ్చుకోగలదని అంటున్నారు. మరి సూపర్ సిక్స్ విషయంలో మాత్రం ఎక్కడా జనసేన కానీ బీజేపీ కానీ కనిపించడం లేదు అన్న చర్చ సాగుతోంది. బీజేపీ అయితే ఈ ఎన్నికల హామీలతో సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించింది కాబట్టి క్లెయిం చేయలేకపోవచ్చు కానీ జనసేన అలా కాదు కదా అని గుర్తు చేస్తున్నారు. చూడాలి మరి జనసేన తన రాజకీయ పనితీరుని ఏ విధంగా జనంలో పెట్టి మెప్పు మన్నన పొందుతోందో అన్నది.

# ఎన్నికల సంఘం సంచలనం.. మీ మొబైల్‌లోనే మీ ఓటు..!

న్యూఢిల్లీ,ఎన్నికలు అనగానే ఓటర్లకు, ఓట్లకు కూడా ప్రాధాన్యం ఉన్న విషయం అంతా ఇంతాకాదు. అప్పటి వరకు సాధారణ జీవితం గడిపిన పౌరుడు కూడా.. ఓటరు మహాశయుడిగా, ఓటరు దేవుడిగా మారిపోతాడు. అది ప్రజాస్వామ్య దేశాల్లో ముఖ్యంగా భారత్ వంటి అతి పెద్ద దేశాల్లో ఓటుకు ఉన్న వాల్యూ. ఇక, ఓటు హక్కు వినియోగించుకునే విధానాల్లోనూ మార్పులు వస్తున్న విషయం తెలిసిందే. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని కేంద్ర ఎన్నికల సంఘం ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియను ఇప్పటికి రెండు సార్లు మార్చింది. దీనిలో ఒకప్పుడు బ్యాలెట్ ఓటు ప్రక్రియ ఉండేది.దీనిలో స్లిప్పులపై ఉన్న ఎన్నికల గుర్తుపై ముద్ర వేసి బ్యాలెట్ బాక్సులో వేసే విధానం. పంచాయతీల్లో ఇప్పటికీ ఈ విధానం అమలు అవుతున్నా.. సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం లేదు. దీని స్థానంలో ఈవీఎంలను తీసుకువచ్చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా.. మిషన్‌పై ఉన్న బటన్‌లలో ఒక దానిని నొక్కి ఓటరు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే విధానం. ప్రస్తుతం ఇదే దేశవ్యాప్తంగా అమలవుతోంది. అయితే..దీనిపై అనేక సందేహాలు, అనుమానాలు వస్తూనే ఉన్నాయి. కానీ.. ఎన్నికల సంఘం మాత్రం ఈవీఎంలలో ఎలాంటి దోషం లేదని చెబుతోంది. పైగా ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయడం సాధ్యంకాదని ఇటీవల కొన్ని మాసాలకు ముందు సుప్రీంకోర్టుకు కూడా వివరించింది.అయినప్పటికీ.. అధికారం కోల్పోయిన వారు.. అధికారంలోకి వస్తామని ఆశలు పెట్టుకున్నవారు మాత్రం తరచుగా ఈవీఎంలపై నే విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో మరిన్ని మార్పుల దిశగా కేంద్ర ఎన్నికల సంఘం అడుగులు వేస్తోంది. ఓటు బేసే ప్రక్రియలో మరో మార్పు దిశగా అడుగులు వేసింది. ప్రస్తుతం రూపొందించిన ప్రత్యేకయాప్ ద్వారా ఓటర్లు తమ మొబైల్ ఫోన్ల నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ప్రత్యేక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని.. దానిలో వివరాలు నమోదు చేయడం ద్వారా ఓటర్లుతమ




ఓటు వేసే అవకాశం అందుబాటులోకి రానుంది.

**ప్రస్తుతానికి పరిమితంగా..**

తాజాగా ఎన్నిక లసంఘం రూపొందించిన ప్రత్యేక యాప్‌ను ఈ ఏడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ప్రవేశ పెట్టనున్నారు. ఈ-ఓటింగ్‌లో పాల్గొనాలనుకునే వారికోసం యాప్‌ను రూపొందించారు. ఓటర్ ఐడీ, ఫోన్ నంబర్ సాయంతో ముందుగా ఇందులో రిజిస్టర్ చేసుకోవాలి. పోలింగ్ జరిగే రోజు నిర్దేశించిన సమయంలో ఎప్పుడైనా ఈ యాప్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. సీ-డాక్ సంస్థ అభివృద్ధి చేసిన ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది. కాగా.ఒక మొబైల్ ఫోన్ నుంచి కేవలం ఇద్దరు ఈ-ఓటర్లు మాత్రమే ఓటు వేసే వీలుంటుందని బీహార్ అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ సక్సెస్ అయితే.. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి.. లేదా ఈ లోగా జరిగే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ మొబైల్ ఓటింగ్ విధానం అందుబాటులోకి తీసుకువస్తారు. ఓటు వేసిన తర్వాత..ఎవరికి ఓటు వేశారనేది పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# శంషాబాద్‌లో ఓ ఇంట్లో గంజాయి మొక్కల కలకలం..



శంషాబాద్,ఇంట్లో కూరగాయల మొక్కలతో పాటు గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 26వ తేదీన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊటుపల్లి గ్రామంలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కూరగాయల మొక్కలతోపాటు గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్సై వెంటనే ఆ విషయాన్ని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డికి సమాచారం అందించాడు. నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఊటుపల్లి గ్రామ పరిధిలోని డైమండ్ ఎస్టేట్ కాలనీకి చేరుకొని పరిశీలించగా ఇంటి పక్కన 45-50 సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తి అక్రమంగా, రహస్యంగా గంజాయి మొక్కలను, కూరగాయల మొక్కలతో పాటు సాగు చేస్తున్నట్లు గుర్తించారు.ఇంట్లో ఉన్న వ్యక్తులు బయటకు రావాలని కోరగా తార్కేశ్వర్ సింగ్ (49) అనే వ్యక్తితో పాటు అతని భార్య బిమల్ సింగ్, కుమారుడు బంటీ సింగ్, కుమార్తె రూపాలి సింగ్‌లు వచ్చారు. ఆ ఇల్లు అతని భార్య బిమల్ సింగ్ పేరు మీద ఉంది. తారకేశ్వర్ సింగ్‌ను అరెస్టు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరుపగా గత కొంతకాలం క్రితం బీహార్ రాష్ట్రం నుంచి శంషాబాద్‌కు వలస వచ్చిన అతని కుటుంబం శంషాబాద్ పట్టణంలోని కోమటి బస్తీలో నివాసం ఉన్నారు. వారి ఆధార్ వివరాలు సైతం ఇక్కడి నుంచే ఉన్నాయి. నిందితుడు బీహార్ రాష్ట్రం దర్భంగా జిల్లా, సిసో గ్రామానికి చెందినవాడిగా వెల్లడించాడు. కూలీ పని చేస్తు చాలా సంవత్సరాల నుండి ఖైనీ, గుట్కా, జర్దా తినడం అలవాటు ఉంది. ఏడాది క్రితం శంషాబాద్‌లోని మధురా నగర్‌లోని స్ట్రీట్ నంబర్ 5 వద్ద సాయిబాబా హోటల్ పేరుతో ఒక కర్రీ పాయింట్‌ను ప్రారంభించాడు. అక్కడ పని చేస్తూనే 8 నెలల క్రితం అతను తన కుటుంబ సభ్యులతో కలిసి కోటేశ్వర్‌రావు అనే వ్యక్తి నుండి ఇంటి నంబర్ 2-48/2, డైమండ్ ఎస్టేట్ కాలనీ, ఊట్‌పల్లి గ్రామంలో కొనుగోలు చేసి ఇక్కడికి వచ్చారు.నాలుగు నెలల క్రితం ఒక రోజు సాయంత్రం వేళల్లో అతను తన కర్రీ పాయింట్ నుండి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఊట్‌పల్లి ఓఆర్ఆర్ వంతెన కింద ఏదో నములుతున్నట్లు గమనించాడు. దాని కోసం వారిని మీరు తినేది తనకు ఇవ్వాలని అడిగాడు. ఆ ప్రకారం ఆ వ్యక్తులు అతనికి కొంత పరిమాణంలో ఇచ్చినప్పుడు అతను నమిలి అది ఖైనీ/గుట్కా/జర్దా యొక్క నిజమైన రుచి కాదని భావించాడు, కానీ అది సాధారణం కంటే కొంత ఎక్కువ శక్తివంతంగా/అధికంగా ఉన్నట్లు భావించాడు. ఆ తర్వాత అతను ఆ వ్యక్తులను అది ఎక్కడ లభిస్తుందో అడిగాడు. దానికి వారు రోజు ఇదే సమయంలో ఇక్కడికి రావాలని సూచించారు. రోజు అక్కడికి వెళ్లి గంజాయి సేవించేవాడు. బయటకు వెళ్లకుండా తన ఇంట్లోనే మొక్కలు పెంచుకోవాలని నిర్ణయించుకొని గంజాయి మొక్కలను పెంచుతూ వాటి ఆకులను తింటూ మత్తులోకి జారుకుంటున్నట్లు తెలిపారు. దీంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పొలిటికల్ గేమ్ ...సీమలో జగన్ కి దెబ్బ ఖాయం?



అమరావతి,ఏపీలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయి. అవి ఎంతలా అంటే యాభై దాకా. దాంతో ఏపీలో రాజకీయ ముఖ చిత్రం మొత్తం మారిపోనుంది. నిజం చెప్పాలంటే ఏపీలో ఇపుడున్న రాజకీయం అసలు కనిపించదు అని అంటున్నారు. ఇక కొత్తగా అసెంబ్లీ సీట్ల పెంపు అన్నది సహజంగా అధికార పార్టీకే లాభంగా ఉంటుంది.ప్రస్తుతం ఏపీలో టీడీపీ కూటమి అధికారంలో ఉంది. దాంతో తనకు అనుకూలంగా ఈ పునర్ విభజన ప్రక్రియను వాడుకుంటుందని అంటున్నారు. అది ఎలాగంటే 2009లో అప్పటి కాంగ్రెస్ సీఎం ఉమ్మడి ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్ విభజనలో కాంగ్రెస్ కి మేలు జరిగేలా చూసుకున్నారు అన్న ప్రచారం జరిగింది.అంటే టీడీపీకి కంచుకోటలుగా ఉన్న వాటిని విభజనించడం ద్వారా బలాన్ని సగానికి సగం తగ్గించడం అన్న మాట. సరిగ్గా ఇపుడు ఆ పొలిటికల్ గేమ్ ఆడే చాన్స్ టీడీపీకి వచ్చింది అని అంటున్నారు. 2027 మార్చి 1తో జనాభా గణన పూర్తి అవుతుంది. దానితో పాటే సమాంతరంగా కుల గణన కూడా పూర్తి అవుతుంది.అంటే ఎంత జనాభా ఉంది. ఎన్ని కులాలకు ఎంతెంత బలం ఉంది అన్నది పక్కాగా లెక్క తెలుస్తుంది. దానిని బట్టే ఏపీలో కూడా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్ విభజన జరుగుతుంది అని అంటున్నారు. ఇక ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని వైసీపీ బలాన్ని నిర్వీర్యం చేసేందుకు సహజంగానే టీడీపీ యత్నిస్తుంది అని అంటున్నారు.రాయలసీమ వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా ఉంది. దాంతో అక్కడే టీడీపీ ఫోకస్ పెడుతుందని వైసీపీకి దెబ్బ కొడుతుందని అంటున్నారు. వైసీపీకి అక్కడ సామాజిక వర్గాల పరంగా పట్టు ఉంది. ఆయా ప్రాంతాల మీద ఫోకస్ పెట్టడంతో పాటు అక్కడ బలాన్ని బాగా తగ్గించి పక్క నియోజకవర్గానికి బదిలీ చేస్తే కనుక అక్కడా ఇక్కడా రెండిందాలా వైసీపీకి ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు.అలాగే తమకు బలం ఉన్న చోట ఆ బలాన్ని మరో చోట కాస్తా వీక్ గా ఉంటే అక్కడికి బదిలీ చేసుకోవడానికి కూడా ఈ ప్రక్రియను ఉపయోగించుకుంటారు అని అంటున్నారు. ఇక చూస్తే కనుక కొత్తగా యాభై సీట్లు పెరగడం అన్నది కూటమి పార్టీలకు లాభమే అని అంటున్నారు. చాలా మంది ఆశావహులకు అవకాశాలు దక్కుతాయని చెబుతున్నారు.అదే విధంగా వైసీపీకి కూడా ఇది రాజకీయంగా లాభమే అవుతుందని ఎక్కువ మందికి చాన్స్ ఇవ్వవచ్చు అని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఇక పునర్ విభజన ప్రక్రియలో ఎలా ఎక్కడ నుంచి విడదీసి మరెక్కడ కలిపి కొత్త అసెంబ్లీ సీట్లను క్రియేట్ చేసినా ఏపీవ్యాప్తంగా కూటమికి యాంటీ వేవ్ వస్తే ఇవేమీ అసలు పనిచేయవని వైసీపీ నేతలు భావిస్తున్నారు. సో సీట్ల పెంపు తమకే అనుకూలమవుతుందని రెండు వైపులా ధీమా బాగానే కనిపిస్తోంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# వైసీపీకి కార్యకర్తల కష్టాలు.. పెద్ద ఇబ్బందే ..!

అమరావతి,వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టోఏరుతో ఇంటింటికి తిరగాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జగన్ పిలుపునిచ్చారు. అయితే మరి ఈ కార్యక్రమాన్ని ఎంత మంది చేస్తున్నారు? ఎంతమంది చేయట్లేదు? అనేది ఒక చర్చ. అయితే మరో విషయం చాలామంది నాయకులు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం. ఇది ఆశ్చర్యం కాదు. వాస్తవమే. ఎందుకంటే నాయకుడు బయటికి రావాలి.. అంటే ప్రస్తుతం ఒక రోజుకే పాతికవేల నుంచి 50 వేల రూపాయలు ఖర్చవుతుంది.కార్యకర్తల తరలింపు. వాహనాలు ఏర్పాటు, పెట్రోలు డీజీలు ఖర్చులు, భోజనాలు ఖర్చులు ఇవన్నీ పడుతున్నాయి. ఎంతలో అయినా పాతికవేల నుంచి 50 వేలు లేంది పూర్తికాదు. 50 మంది కార్యకర్తలు తరలించడం అనేది కష్టంగా మారిపోయింది. ఇప్పుడు జగన్ ఇచ్చిన పిలుపుమేరకు నాయకులు ప్రజల్లోకి వెళ్లాలంటే కనీసంలో కనీసం ఒక 20- 30 మంది కార్యకర్తలు అయినా తోడు లేకపోతే బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే కార్యకర్తలు లేకుండా వాళ్ళు వెళ్తే ఇదిగో వైసిపి పరిస్థితి అయిపోయింది.. నాయకుడు పరిస్థితి అయిపోయిందని.. ప్రత్యర్థిపార్టీ నేతలు ప్రచారం చేసే అవకాశం ఉంది.అలాగని కార్యకర్తలను తీసుకుని వెళ్తే ఖర్చులు భరించాలి. ఈ రెండు విషయాలు కూడా నాయకులకు తలనొప్పిగా మారాయి. అయితే నాయకులు ఖర్చు పెట్టడానికి, లేకపోతే కార్యకర్తలను తరలించడానికి ఇబ్బంది లేదని భావించినా ఇంత కష్టపడితే తమకు ఏంటి ప్రయోజనం? వచ్చే ఎన్నికల నాటికి తమను ఉంచుతారని, అదే నియోజకవర్గంలో పోటీకి అవకాశం ఇస్తారని గ్యారెంటీ ఏంటి? అనే విషయంలో ఇప్పటికీ వైసీపీలో ఒక నమ్మకం అయితే కనిపించడం లేదు. గత ఏడాది ఎన్నికలకు ముందు జరిగిన పరిస్థితి ఇప్పటికీ నాయకుల కళ్ళల్లో కనిపిస్తుంది.తమ నాయకుడి పట్ల విశ్వాసం ఉందని నమ్మకం ఉందని చెప్పుకునే అత్యంత నమ్మకస్తులైన నాయకులు కూడా అంతర్గత సమావేశాల్లో... ఏమో వచ్చే ఎన్నికలనాటికీ మా పరిస్థితి ఎలా ఉంటుందో? అనే మాటే వినిపిస్తున్నారు. దీంతో ఇప్పుడు చేపట్టిన ఈ కీలక కార్యక్రమం ఇంటింటికి వైసీపీ అనేది పెద్దగా నాయకులు పట్టించుకోవడం లేదు. అయితే జగన్మోహన్ రెడ్డికి విషయాలన్నీ తెలుసు, నాయకులు కదలరని తెలుసు. దీంతో ఆయన తాడేపల్లి ఆఫీసులో ఒక పెద్ద వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. నియోజకవర్గం లో పర్యటించేటప్పుడు వాటికి సంబంధించిన లైవ్ రికార్డులు



తమకు పంపించాలని కార్యక్రమం అయిపోయిన తర్వాత ఫోటోలు వీడియోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఇది నాయకులకు మింగుడు పడటం లేదు. చేస్తే ఒక బాధ చేయకపోతే ఒక బాధ అన్నట్టుగా నాయకులు ఇరకాటంలో పడ్డారు. చేయాలని ఉన్నవారిలో భవిష్యత్తుపై కొన్ని అనుమానాలు ఉండడం, పార్టీ పరంగా ఎంత కష్టపడినా తమకు గుర్తింపు ఉంటుందో ఉండదో అనే జంకు, వంటివి వారిని ఇరకాటంలోకి నెడుతున్నాయి. సో ముందు ఈ సమస్యను జగన్ పరిష్కరిస్తే భవిష్యత్తు లో నాయకులకు ఇబ్బంది లేదన్న పూర్తిస్థాయి భరోసాన్ని కల్పించగలిగితే మాత్రమే ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతం అవుతుంది. విజయవంతం చేసేందుకు నాయకులు కూడా ముందుకు వస్తారు. లేకపోతే ఇబ్బందికర పరిస్థితులు తప్పకపోవచ్చు..

## ఎసిబికి చిక్కిన ఇద్దరు ఉద్యోగులు

పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) ఏ .వినోద్, బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఎన్ విజయ్ కుమార్ ఎసిబి వలలో చిక్కుకున్నారు. ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్నకొండ ప్రసాద్ అనే వ్యక్తి రెండేళ్ల క్రితం ఇంటి నిర్మాణం కోసం మున్సిపల్ కార్యాలయంలో అనుమతులు పొందాడు. అయితే, ఇంటినెంబర్ కోసం మే 23వ తేదీ నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. ఇంటి నెంబర్ కోసం రూ.5 వేలు ఇస్తే ఇంటి నెంబర్ ఇస్తామని ఆర్ఐ, బిల్ కలెక్టర్ స్పష్టం చేశారు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు.

# 477 డ్రోన్లు, 60 క్షిపణులు.. ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా

ఉక్రెయిన్: రష్యా ఉక్రెయిన్‌పై అతిపెద్ద వైమానిక దాడి ప్రారంభించింది. ఈ దాడుల్లో ఒక ఆరుగురు గాయపడినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా మొత్తం 537 వైమానిక ఆయుధాలను ప్రయోగించింది.వీటిలో 477 డ్రోన్లు, 60 క్షిపణులు ఉన్నాయి. అయితే, వీటిలో 249ని కూల్చేసినట్లు, మరికొన్నింటిని ఎలక్ట్రానిక్ జామ్ చేసినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. ప్రజల ప్రాణాలకు అవసరమయ్యే అన్నింటిని రష్యా టార్గెట్ చేస్తోందని ఉక్రెయిన్ ప్రెసిడెంట్ వోలోడిమిర్ జెలెన్స్కీ ఎక్స్ పోస్టులో ఆరోపించారు.తీవ్రస్థాయిలో జరిగిన దాడి తర్వాత ఇరు దేశాల మధ్య మూడేళ్ల యుద్ధ ముగింపు ప్రయత్నాల ఆశల్ని దెబ్బతీసింది. బాంబు దాడుల వల్ల ఇళ్లు, మౌలిక సదుపాయాలు



దెబ్బతిన్నాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తమ మూడవ ఎఫ్-16 ఫైటర్ జెట్‌ని కోల్పోయినట్లు జెలెన్స్కీ చెప్పారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com